# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

సోమవారం । 1 । ఏప్రిల్ । 2024 పేజీలు: 6


## రఘువీర్ మెజారిటీ
# చరిత్రలో నిలవాలి



6

## బెట్టింగ్‌లు పెట్టడం నేరం

ఐపిఎల్ క్రికెట్ టోర్నీ సందర్భంగా బెట్టింగ్‌పై నిఘా

బెట్టింగ్ ప్రలోబాలకు గురిచేస్తే కటిన చర్యలు తప్పవు

బెట్టింగ్ సంస్కృతికి దూరంగా ఉండాలి

సూర్యాపేట ఎస్పీ రాహుల్ హెగ్డే



తిరుమలగిరి మార్చి 31 (ప్రజా జ్యోతి):ఐపిఎల్ క్రికెట్ నిర్వహణ సందర్భంగా జిల్లాలో బెట్టింగ్ లాంటి వాటిపై పోలీస్ శాఖ నిగా ఉంచిందని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బెట్టింగ్ అనేది ఒక విష సంస్కృతి అని దీనివల్ల జీవితాలు ఆర్థికంగా నష్టపోయి, కుటుంబాలు నాశనం అవుతున్నాయని, బెట్టింగ్ సంస్కృతికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని, ముఖ్యంగా యువత బెట్టింగ్ మాఫియా మాయలో పడవద్దు అని ఎస్పీ కోరినారు. ఇది అత్యంత ప్రమాదకరమైనది వ్యసనం అన్నారు. బెట్టింగ్ యాప్స్, ఆన్లైన్ బెట్టింగ్ లు, ప్రత్యక్ష బెట్టింగ్ లపై నిఘా ఉంచాము అన్నారు. పౌరులను, యువతను, విద్యార్థులను ఎవరైనా బెట్టింగులకు ప్రోత్సహించిన, బెట్టింగులు పెట్టడానికి ప్రలోభాలకు గురిచేసిన అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల, యువత యొక్క నడవడికపై, ఆర్థిక పరమైన అవసరాలపై గమనిస్తూ ఉండాలని కోరారు. బెట్టింగ్ లకు పాల్పడేవారి, బెట్టింగ్ నిర్వాహకులు, మధ్యవర్తులు ఎవరైనా ఉంటే ఎలాంటి వారి సమాచారం స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100 కు, సూర్యాపేట జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నంబర్ 8712686026 కు సమాచారం ఇవ్వాలని కోరారు.



# రైతులకు అండగా
# బీఆర్ఎస్ ఉద్యమ బాట

అన్ని పంటలకు 500 బోనస్ ఇవ్వాలని...

ఏప్రిల్ 2న జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు

ఏప్రిల్ 6న రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన దీక్షలు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 31(ప్రజాజ్యోతి):ప్రతి పంటకు రూ.500 బోనస్ ఇచ్చి తీరాల్సిందేనని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ డిమాండ్ చేశారు.బోనస్ ఇచ్చే దాకా వెంటాడుతామని అన్నారు.పంట బోనస్ కోసం ఏప్రిల్ 6వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిరసన దీక్షలు చేపట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో కేసీఆర్ మాట్లాడారు.తమ ప్రభుత్వంలో ధాన్యం ..మిగతా 2లో

### దామరచర్లలో ఘనంగా
## పొలిమేర ముత్యాలమ్మ తల్లి జాతర

హాజరైన ఎమ్మెల్యే బిఎల్ఆర్, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్

2



## రాష్ట్రంలో ప్రకృతి తెచ్చిన కరువు కాదు...
## కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువు

నల్లగొండ ఎమ్మెల్సీ మంకెన చినకోటిరెడ్డి



2

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు: బీజేవైఎం



నాంపల్లి,మార్చి,31(ప్రజా జ్యోతి):బీజేపి ఎమ్మెల్యేలపై రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ....బీజేపీ ఎమ్మెల్యేలు 8 మంది వెంకట్ రెడ్డితో ,కాంగ్రెస్ అధిష్టానంతో అందుబాటులో ఉన్నారని చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి గతంలో డబ్బు అహంకారం చూపిస్తే నల్లగొండ అసెంబ్లీ ప్రజలు గతంలో ఓడించారు. తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలు పక్కనపెట్టి నిరుద్యోగుల, విద్యార్థుల సమస్యలు, రైతుల సమస్యలు పక్కనపెట్టి ఇతర పార్టీల మీద మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అందుబాటులో ఉన్నారని విమర్శ చేయడం తగదన్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని భారతీయ జనతా యువ మోర్చా నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల పర్యటనలు అడ్డుకుంటామన్నారు.అర్థంలేని వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని సతీష్ హెచ్చరించారు.

## యువత స్వశక్తితో ఎదగాలి

మేడి హరికృష్ణ



నార్కట్ పల్లి మార్చి 31( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండల కేంద్రంలో యువకుడు ఎం. నవీన్ ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మీ బైక్ మెకానిక్ వర్క్ శాపము ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలకు ఎదురు చూడకుండా వ్యాపార రంగంలో రాణించాలని ఆయన కోరారు. తధానంతరం ఆయనను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మచ్చ రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా బీఆర్ఎస్ ఉద్యమ బాట

మొదటి పేజీ తరువాయి...



కొనుగోళ్లకు 7600 పైచిలుకు కేంద్రాలు పెట్టామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రేపట్నుంచే కొనుగోళ్లు అంటున్నరు.కానీ ఎన్ని కేంద్రాలు పెడతారో చెప్పడం లేదని అన్నారు. ప్రజలను ఏప్రిల్ ఫూల్ చేద్దామని చూస్తున్నారా? అని మండిపడ్డారు.పాత కేంద్రాలకు ఒక్క కేంద్రం తక్కువ పెట్టినా ఊరుకునేది లేదని హెచ్చరించారు.పోయిన పంట పోనూ.కొత్త పంట వస్తది కాబట్టి.ఆ వచ్చే పంటకు 500 బోనస్ ఎట్టి పరిస్థితుల్లో కట్టి తీరాల్సిందేనని డిమాండ్ చేవారు.అన్ని పంటలకు 500 బోనస్ ఇస్తామని మ్యానిఫెస్టోలో చెప్పారని.దాని ప్రకారం కచ్చితంగా ప్రతి పంటకు బోనస్ ఇవ్వాల్సిందేనని పేర్కొన్నారు.రేపట్నుంచి వరి పంట వస్తుంది కాబట్టి రూ.500 బోనస్ ఇవ్వాలని అన్నారు.రైతులకు రూ.500 బోనస్ ఇవ్వాలంటూ బీఆర్ఎస్ శ్రేణులు ప్రతి జిల్లాలో ఏప్రిల్ 2న కలెక్టర్లకు రైతుల పక్షాన మెమొరాండం సమర్పించాలని సూచించారు.అదే రోజున శాసనసభ్యులు,శాసనమండలి సభ్యులందరూ హైదరాబాద్‌లో ప్రభుత్వానికి మెమొరాండం ఇస్తారని తెలిపారు.బోనస్ ఇవ్వాలని చెప్పి ఏప్రిల్ 6వ తేదీన అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో దీక్షలు చేయాలని పిలుపునిచ్చారు.ఒక్క రోజు దీక్ష తర్వాత ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గర కూడా నిలదీస్తామని తెలిపారు.బోనస్ ఇచ్చే దాకా వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు.దుర్భర పరిస్థితిని చూసి రైతన్నలు ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు.ఎప్పుడూ ఈ అసమర్థ పాలనే ఉండదని తెలిపారు.మీ కోసం ఈ ప్రభుత్వంతో పోరాడుతామని.అందరం కలిసి యుద్ధం చేద్దామని పిలుపునిచ్చారు.వాళ్లు ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చే దాకా వెంటపడి తరుముదామన్నారు.దయచేసి ఆత్మస్థైర్యం కోల్పోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.

## దామరచర్లలో ఘనంగా పొలిమేర ముత్యాలమ్మ తల్లి జాతర

హాజరైన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్,డి సి సి అధ్యక్షుడు శంకర్ నాయక్






దామరచర్ల,మార్చ్ 31, (ప్రజాజ్యోతి): మండల కేంద్రమైన దామరచర్ల శివారులో వేంచేసియున్న పొలిమేర ముత్యాలమ్మ తల్లి జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా అనవాయతీగా నిర్వహించే జాతరకు దామరచర్ల తో పాటు తాళ్ల వీరప్ప గూడెం, వీర్లపాలెం, ఇరికిగూడెం, నర్సా పురం తదితర గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మూడు గ్రామాలకి పొలిమేరలో ఉన్న ముత్యాలమ్మ తల్లి దేవాలయం భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమై విరాజిల్లుతుంది. తమ కోరికలు తీర్చిన ముత్యాలమ్మ తల్లి కి భక్తులు పొంగళ్ళు నైవేద్యాలుగా సమర్పించారు. వారి వారి శక్తి కొలది కోళ్లు, పొట్టేళ్లు బలిచ్చి మొక్కు తీర్చుకున్నారు. వైభవంగా సాగిన జాతర మహోత్సవంలో కోలాటాలు, ఎడ్ల పందాలు భక్తులను అలరించాయి. ఆలయ కమిటీ, భక్తులకు ఉచితంగా తీర్థప్రసాదాలు మజ్జిగ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, శంకర్ నాయక్ ల ప్రత్యేక పూజలు:- పొలిమేర ముత్యాలమ్మ తల్లి జాతరకు ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ), జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే శంకర్ నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ వారిని సాదరంగా ఆహ్వానించారు ప్రత్యేక పూజల అనంతరం, వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోమాజీ జాతర నిర్వాహకులు బంటు రాము, కందుల సైదిరెడ్డి, సర్పంచులు బంటు కిరణ్, నాగు నాయక్,ఘని, జి. శ్రీనివాస్, సద్దాం, శంబయ్య బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రకృతి తెచ్చిన కరువు కాదు... కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువు

నల్లగొండ ఎమ్మెల్సీ మంకెన చినకోటిరెడ్డి





నిడమానూరు,మార్చి 31(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం వచ్చిన కరువు..ప్రకృతి తెచ్చిన కరువు కాదు ...కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువు ఇది అని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చినకోటిరెడ్డి అన్నారు. ఆదివారం నాగార్జునసాగర్ నియోజకవర్గం నిడమనూరు మండలంలోని వేంపాడు గ్రామంలో ఎండిన వరి పంట పొలాలను ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చినకోటిరెడ్డి,నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ లు పరామర్శించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని అన్నారు. అదేవిధంగా తన పదేళ్ల పాలనల్లో కేసిఆర్ రైతులను వ్యవసాయ రంగాన్ని కంటికి రెప్పలా కాపాడాడని పేర్కొన్నారు.అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ఆరోగ్యం పూర్తిగా సహకరించకపోయిన ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి రైతులకు భరోసా కల్పించాలనే జనగాం,సూర్యాపేట,నల్గొండ జిల్లాలలో బస్సు యాత్ర చేపట్టారు.అదేవిధంగా ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించడంలో భాగంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నిడమనూరు మండలం వేంపాడు గ్రామానికి రావాల్సి ఉన్నది.సమయం లేకపోవడం..బస్సులో కేసిఆర్ దూర ప్రయాణం చేయాల్సి ఉండడంతో అనివార్య కారణాల వల్ల నాగార్జునసాగర్ నియోజకవర్గ బస్సు యాత్రను రద్దు చేయడం జరిగింది.

అదేవిధంగా 100 రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింట్లో పూర్తిగా విఫలమైంది.వ్యవసాయ రంగం పట్ల రైతు ప్రయోజనాలు కాపాడడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది.కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొచ్చి 100 రోజులైనా నేటికి రెండు లక్షల రుణమాఫీ చేయలేదు.పూర్తిస్థాయిలో రైతుబంధు కూడా ఇవ్వలేదు. అదేవిధంగా ఎడమ కాలువ నీటితో చెరువులను, కుంటలు నింపి రైతులను, పంటలను ఆదుకునేందుకు ప్రభుత్వానికి అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు.నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 76,000 ఎకరాల్లో రైతులు వరిసాగు చేస్తే అందులో 30% పంట పొలాల ఎండిపోయినాయి.

పంటలు ఎండిపోవడానికి, రైతు నష్టపోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం ఒక్కతడి నీలిస్తే పంటలు పండుతాయి అని రైతులు ఎన్నిసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదన్నారు.ఎండిపోయిన ప్రతి ఎకరానికి ప్రభుత్వం 25వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలన్నారు.మోసపూరిత వాగ్దానాలు మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని రైతులు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు,బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెసిఆర్...నువ్వు చూడవలసింది పంట పొలాలను కాదు...?
# మూసీ, బిక్కేరు వాగులను..!

**రుద్రమ చెరువు.. వెంపటి పెద్ద చెరువు రిజర్వాయర్ వాగ్దానాలు ఏమయ్యాయిా..?**
**దళిత బంధు పేరుతో దగా చేస్తివి**
**కెసిఆర్ మాయ మాటలు తుంగతుర్తి ప్రజలు నమ్మరు**
**ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్**



తుంగతుర్తి మార్చి 31 (ప్రజా జ్యోతి): తెలంగాణ ఏర్పడిన తర్వాత 10 సంవత్సరాల అవినీతి పాలనతో పరిపాలించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తుంగతుర్తి ప్రజలకు రైతాంగానికి క్షమాపణ చెప్పాలని ఎస్సీ సెల్ తుంగతుర్తి మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఏర్పడిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రాజెక్టుల పేరుతో కోట్లాది రూపాయల ప్రజల సొమ్మును కొల్లగొట్టి ఎస్సారెస్పీ కాల్వ ఆయకట్టు ప్రజలను నిల్వున ముంచిన నువ్వు ఏ మొఖం పెట్టుకొని తుంగతుర్తి కి వచ్చావని అన్నారు. గతంలో రుద్రమ చెరువుతోపాటు వెంపటి గ్రామాలను పెద్దచెరువును రిజర్వాయర్ చేస్తానని మాయ మాటలు చెప్పిన నువ్వు చూడవలసింది ఎండిన పొలాలను కాదని గత (మాజీ)ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మూసి బిక్కేరు వాగులలో వేసిన రోడ్లనని ఎద్దేవ చేశారు. ఈ ప్రాంత గత ఎమ్మెల్యే చేసిన ఇసుక దందాతో వాగుల్లో నీరు లేక కరువుతో అల్లాడుతున్నారని, దళిత బంధు పేరుతో ఈ ప్రాంత ప్రజలను మోసం చేసిన పాపం మీదేనని అన్నారు. రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం తగదని మీరు చెప్పే మాయ మాటలు ప్రజలు నమ్మే యోచనలోలేరని అన్నారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న (బి యన్), అన్నారం మాజీ సర్పంచ్ మిట్టగడుపుల అనూఖ్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు మాచర్ల అనిల్, ప్రధాన కార్యదర్శి తడకమల్ల పరుశు రామ్, మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

కోదాడ టౌన్ మార్చి 31 (ప్రజా జ్యోతి): కోదాడ మండల దొరకుంట అగ్రికల్చర్ ఫీడర్ పరిధిలోని , బండ పాలెం విలేజ్, తమ్మర అగ్రికల్చర్ ,అల్వాల్ పురం అగ్రికల్చర్ ఫీడర్లలో సోమవారం ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ రూరల్ ఏఈ ఆర్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఏరియా ఫీడర్లలో లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు నరికివేత పనులు ఉన్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.దీనితోపాటు రామాపురం 132కెవి సబ్స్టేషన్ నుంచి 33 కెవి తొగర్రాయి ఫీడర్ చెట్లు తొలగింపు, మరమత్తులు ఉన్నందున దానికి ఆల్టర్నేటివ్ సప్లై నల్లబండగూడెం నుంచి 33 కేవీ సప్లై తీసుకుంటున్నాము సప్లై లో అంతరాయం ఉండదు కానీ ఏదైనా ఎమర్జెన్సీ అయితే మాత్రం ఉదయం 6గంటల నుంచి 11-00 పీఎం వరకు తొగర్రాయి పరిధిలో కాపుగళ్ళు, తొగర్రాయి, గణపవరం, కూచిపూడి, గుడిబండ,సప్లై లో అంత రాయము ఉంటుందన్నారు.


## మాజీ మంత్రి మోత్కుపల్లిని శాలువా తో సత్కరించి నా చామల కిరణ్ కుమార్ రెడ్డి



రాజాపేట, మార్చి 31 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు ను భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కలిసి శాలువాతో సత్కరించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తనను గెలిపించాలని ఈ సందర్భంగా మోత్కుపల్లి నరసింహులను కోరారు. ప్రజలకు చామల కిరణ్ కుమార్ రెడ్డి లాంటి వ్యక్తి కావాలని పూర్తి మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా మోత్కుపల్లి చెప్పారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

పెద్దవూర మార్చి 31( ప్రజా జ్యోతి ) మండలంలోని ,వూరబావి తండా రమావత్ బాలు-పద్మ ల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులు రమావత్ చిన్ని-తేజలను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి, విరితో పాటు తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి,పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,మాజీ యంపిపి మాజీ తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,కోడుమూరి నారాయణ రెడ్డి,షేక్ ముస్తాఫ, కొంపల్లి శ్రీనివాస్ యాదవ్,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,గజ్జల శివానంద రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి,ఇస్రం లింగస్వామి,వంగాల భాస్కర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి ,సీతారాం,హరీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# మరణంపై యేసుక్రీస్తు గెలిచిన విజయోత్సవమే
# ఈస్టర్ పునరుత్థానం

**బేతెస్థ మినిస్ట్రీస్-సూర్యాపేట**
**సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు.**
**బిషప్ దుర్గం ప్రభాకర్ కరుణ శ్రీ.**



చివ్వెంల మార్చి 31(ప్రజాజ్యోతి): చివ్వెంల మండలం కాసింపేట గ్రామంలో బేతెస్థ ప్రార్థన మందిరంలో ఘనంగా ఈస్టర్ ఆరాధనా ఘనంగా నిర్వహించి అనంతరం ప్రేమ విందు,స్వీట్స్,అరటి పండ్లు పంచిపెట్టి, కొంతమందికీ బాప్తిస్మము ఇచ్చారు.ఈస్టర్ సందర్భంగా బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ సందేశాన్ని ఇస్తూ మరణంపై యేసుక్రీస్తు గెలిచిన విజయోత్సవంగా( పునరుత్థానాన్ని) క్రైస్తవులుహో ఈస్టర్హోపండుగగా జరుపుకుంటారు. కేథలిక్కులు,ెఎంతుకోస్తులు,లూథరన్, బైబిలు మిషను వారు జరుపుకునే సిలువధ్యానాలు భస్మ బుధవారం తో ఆరంభమై ఈస్టర్ రోజుతో ముగిస్తుంది.పవిత్ర బైబిల్ యేసుక్రీస్తు పునరుత్థానానికి దారితీసిన,సంఘటనలను వివరిస్తుంది,క్రైస్తవుల విశ్వాసులకు గొప్ప,శక్తివంతమైన ఈస్టర్ పండుగ అనీ,గుడ్ ఫ్రైడే రోజున యేసుక్రీస్తు సిలువ వేయడంతో ప్రారంభమవుతుంది.యూదయ అధికారులచే దైవదూషణ,రాజద్రోహానికి పాల్పడ్డాడని ఆరోపించిన తరువాత,యూదయ రోమన్ గవర్నర్ పొంతి పిలాతు యేసుక్రీస్తు కు మరణశిక్ష విధించాడు.అతను కొరడాలతో కొట్టబడ్డాడు,ఎగతాళి చేయబడ్డాడు,అతనిని సిలువ వేయబడిన ప్రదేశానికి సిలువను మోస్తూ యెరుషలెము గోడల వెలుపల ఉన్న కొండకు గోల్గోథా లేదా కల్వరి (కాపలాం) అనే స్థలానికి తీసుకెళ్ళి సిలువ వేస్తారు.సిలువ వేయబడిన ప్రదేశంలో,అతను చాలా గంటలు అక్కడే వేలాడదీయబడి,తీవ్రమైన శారీరక నొప్పిని,అవమానాన్ని భరిస్తూ,చివరకు నా దేవా,నా దేవా,నీవు నన్ను ఎందుకు విడిచిపెట్టావు?(మత్తయి 27:46)అంటూ సిలువ మరణం పొందెను.అప్పుడు అతను తన ఆత్మను విడిచిపెట్టి మరణించేను.అయితే మూడో రోజు ఓ అద్భుతం జరిగింది.యేసు అనుచరులుగా ఉన్న స్త్రీలు ఆయన శరీరాన్ని సుగంధ ద్రవ్యాలు,నూనెలతో అభిషేకించడానికి సమాధి వద్దకు వెళ్లారు,కాని వారు వచ్చినప్పుడు,రాయి దొర్లినట్లు, సమాధి ఖాళీగా ఉందని వారు కనుగొన్నారు. అకస్మాత్తుగా,ఇద్దరు దేవదూతలువారికి కనిపించి,మీరు చనిపోయినవారిలో జీవించి ఉన్నవారి కోసం ఎందుకు చూస్తున్నారు? అతను ఇక్కడ లేడు,అతను లేచాడు(లూకా 24:5-6)అని చెప్పడం జరిగింది.స్త్రీలు ఏమి జరిగిందో చెప్పడానికి శిష్యుల వద్దకు త్వరపడి తిరిగి వచ్చారు,వెంటనే,యేసు స్వయంగా వారికి కనిపించి.అతను తన చేతులు,కాళ్ళపై ఉన్న గాయాలను చూపించాడు,వారితో భోజనం చేశాడు,అతను దెయ్యం లేదా భ్రాంతి కాదు,నిజమైన దేవుడని,జీవించి ఉన్న వ్యక్తి అని నిరూపించాడు.యేసుక్రీస్తు ను మళ్లీ చూసినందుకు శిష్యులు ఎంతో సంతోషించారు,ఆయనపై వారి విశ్వాసం పునరుద్ధరించబడింది. యేసుక్రీస్తు పునరుత్థానం క్రైస్తవ చరిత్రలో ఒక కీలకమైన సంఘటన.ఇది అతని దైవత్వానికి,శతాబ్దాల క్రితం చేసిన ప్రవచనాల నెరవేర్పుకు అంతిమ రుజువు.ఇది విశ్వాసులకు ఆశ,కొత్త జీవితానికి చిహ్నంగా ఉంది,మరణం అంతం కాదని,విముక్తి,పునరుద్ధరణకు ఎల్లప్పుడూ అవకాశం ఉందని నిరూపిస్తుంది.వివిధ చర్చిలలో ఈస్టర్ పండుగ ఆదివారం నాడు ప్రత్యేక సేవలను నిర్వహిస్తారు,ఇందులో సంగీతం,ప్రార్థన,బైబిల్ నుండి పఠనాలు ఉంటాయి.అత్యంత ప్రసిద్ధ ఈస్టర్ శ్లోకం,క్రీస్తు ప్రభువు మార్చి 31 న లేచాడు. ప్రపంచంలోని అనేక చర్చిలలో పాడతారు,మతపరమైన ఆచారాలతో పాటు,ఈస్టర్ డే అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులకు గొప్ప ప్రాముఖ్యత,యేసుక్రీస్తు పునరుత్థానం అన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గం కరుణ శ్రీ,కొమ్ము హెూసన్నా,మీసాల తీతు, బుడిగే నాగరాజు,యడవెల్లి యేసుపాదం,ఆదిమూళ్ళ బాబు, మామిడి ఉపేందర్, రాజు,ేఎతురు,అబ్రాహాము,కిరణ్, దావీదు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆటలతో మానసిక ఉల్లాసం : వరకాంతం జంగారెడ్డి

**ముగిసిన నాగారం ప్రీమియర్ లీగ్ సీజన్ -1 .ఎన్.పి.ఎల్ ట్రోఫీ ని కైవసం చేసుకున్న ఎస్.ఎం.జి**

చౌటుప్పల్ మార్చి 31( ప్రజా జ్యోతి ) ఆటలతో విద్యార్థులు, యువతలో మానసిక ఉత్తేజం కలుగుతుందని శ్రీ అదిమహా విష్ణు దేవాలయం చైర్మన్ వరకాంతం జంగారెడ్డి అన్నారు. గత 45 రోజులుగా దేవలమ్మ నాగారం లో నిర్వహిస్తున్న నాగారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ (సీజన్-1) టోర్నమెంట్ పోటీలు ఆదివారం విజయవంతం గా ముగిశాయి. ఈ కార్యక్రమనికి ముఖ్యతిథిగా శ్రీ అదిమహా విష్ణు దేవాలయం చైర్మన్ వరకాంతం జంగారెడ్డి హాజరైనారు. ప్రథమ విజేతగా నిలిచినా ఎస్.ఎం.జీ జట్టుకు శ్రీ అదిమహా విష్ణు దేవాలయం చైర్మన్ వరకాంతం జంగారెడ్డి రూ.50 వేల నగదును అందజేశారు. ద్వితీయస్థానంలో నిలిచిన రవి రాక్ స్టార్ జట్టు కు బృంగి హాస్పిటల్ వారు రూ.25 వేలు నగదు ను







అందించారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ను ఏనుగు కుశల్ రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా వరకాంతం జంగారెడ్డి, సురుగు శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ క్రీడాకారులకు ఎల్లప్పుడూ తమా సహాయ సహకారాలుంటాయన్నారు. ఆటల్లో గెలుపోటములు సహజమని, ఓడిన జట్లు బాధపడకూడదన్నారు. క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగవుతాయన్నారు. అంతరం క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు పి. శ్రీనివాస్ చారి, సిలువేరు రమేష్ లు మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ కు సహాయ సహకారాలు అందించిన దాతలకు, గ్రామ పెద్దలకు సహకరించిన, టీం సభ్యులు లకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ అదిమహా విష్ణు దేవాలయం చైర్మన్ వరకాంతం జంగారెడ్డి,సురుగు శ్రీనివాస్ గౌడ్, బింగి బాలరాజు గౌడ్ , పన్నాల రాజు రెడ్డి,సురుగు మల్లేష్, జూపెల్లి రవి, సాయిని శంకర్, సిలివెరు మధు బాబు, జూపెల్లి స్వామి, ఉదరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈస్టర్ పండుగ



సూర్యాపేట ప్రతినిధి మార్చి 31(ప్రజాజ్యోతి):దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక 2024వ సంవత్సరం మార్చి మాసం 31వ లోకరక్షకుడైనటువంటి ఏసు క్రీస్తు ప్రభువు చనిపోయి పునరుద్ధానుడై మరణాన్ని మరణింపజేసి. మీ ముల్లెక్కడ మీ విజయమ్మ ఎక్కడ అని మరణానికి సిగ్గు కలిగించి పునరుద్దానుడై తిరిగి లేచిన పండుగ ఈస్టర్ పండుగ ఈస్టర్ అంటే మానవాళిని నీతిమంతులుగా మార్చడానికి కొరకు ఆ నీతిమంతుడైనటు వంటి దేవదేవుడు ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చి చనిపోయి తిరిగి లేచారు మనుషుల యొక్క పాపములన్నిటిని ఆయన మీద వేసుకొని మానవుల మీద ఉన్నటువంటి క్రయపత్రాన్ని సిలువకు మేకులతో గుచ్చి ఆయన పరిశుద్ధ రక్తముతో మానవుల యొక్క పాపములను తుడిచివేసిన రోజు ఇదే ఈస్టర్ పండుగ సూర్యాపేటలో టౌన్ లో ఉన్నటువంటి ఆయా ప్రాంతాల్లో ఉన్నటువంటి క్రైస్తవులకు క్రైస్తవ నాయకులకు దైవ సేవకులకు స్నేహితులకు పాస్టర్స్ ఫెలోషిప్ వారందరికీ నా తరపున మా న్యూ లైఫ్ మినిస్ట్రీస్ తరపున మరియు సూర్యపేట జిల్లా పాస్టర్లు ఫెలోషిప్ చైర్మన్గా ఈస్టర్ శుభములు తెలియజేయుచున్నాను.మా న్యూ లైఫ్ మినిస్ట్రీస్ సంఘ సభ్యులు అందరూ శుభములు తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో దేవుని సేవకురాలు మామిడి గ్రేస్సమ్మ,మామిడి రంజిత్,ఓఫీర్,సాంసన్ మామిడి తదితరులు పాల్గొన్నారు.


## ప్రజాజ్యోతి (ఎఫెక్ట్)...
## ముప్పారం యూటీని పరిశీలించిన ఎన్నెస్పీ అధికారులు

నిడమనూరు,మార్చి 31(ప్రజాజ్యోతి): సాగర్ ఎడమకాల్వ(అండర్ టన్నెల్)ని ఎన్నెస్పీ వర్క్ ఇన్స్పెక్టర్ నర్సింహు పరిశీలించారు. ప్రజాజ్యోతి దినపత్రికలో శనివారం ముప్పారం అండర్ టన్నెల్ (యూటీ)వద్ద బ్రిడ్జికి రంద్రాలు..పొంచి ఉన్న ప్రమాదం..!!! అనే శీర్షికతో కథనం ప్రచురితమైన విషయం పాఠకులకు విదితమే . దీంతో స్పందించిన ఎన్నెస్పీ డీఈ గోపీనాథ్,ఏఈ సత్యనారాయణ ఆదేశాల మేరకు ముప్పారం యూటీ పరిశీలనకు వర్క్ ఇన్స్పెక్టర్ నర్సింహను యూటి వద్ద ఇసుక తరలింపు గమనించి పూర్తి స్థాయిలో వివరాలు తెలియాల్సి గా సూచించారు .ముప్పారం అండర్ టన్నెల్ (యూటీ)వద్ద బ్రిడ్జికి యూటీ14 ఖానాలకు గాను 12, 13 ఖానాల మధ్య ఇసుకను అక్రమంగా తవ్వి తీయడంతో గోతులు ఏర్పాడ్డాయి. యూటీ పరిశీలించిన అనంతరం ముప్పారంలో ట్రాక్టర్లు ఉన్న, ఇసుకను తోలుతున్నారనే వారి ఇంటింటికి తిరిగి వారికి హెచ్చరికలు జారీచేశారు. యూటీ కింద భాగంలో ఉన్న ఖానాల వద్ద పేరుకున్న ఇసుకను తవ్వి తీస్తే యూటీకి ప్రమాదం కలుగుతుందని, ఇసుక తరలించే వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. కట్టమరమ్మత్తుల సందర్భంగా కట్ట ఎక్కి, దిగడానికి ర్యాంపులు ఏర్పాటు చేశారని, పనుల తర్వాత వాటిని అలాగే వదిలి వేయడం వల్లన ఇసుక తోలుకునే వారికి వీలుగా మారిందని తెలిపారు.అదేవిధంగా ఎన్నెస్పీ సిబ్బంది,స్థానిక ప్రజలు ఉన్నతాధికారులకు సమాచారం అందించి వెంటనే కాల్వలో అక్కడక్కడ తాత్కాలిక ర్యాంప్ లను తొలగించేలా చూడాలని అధికారులను పలువురు కోరుతున్నారు.

## నర్సాపురం శివారులో వరి పంటలు ఎండిపోవడంతో రోధిస్తూ మేపుతున్న రైతన్నలు



రాజాపేట, మార్చి 31 (ప్రజా జ్యోతి) రాజపేట మండలంలో రోజురోజుకు వేగంగా పంటల ఎండిపోయే ఎకరాల సంఖ్య పెరిగిపోతూ వస్తోంది. పది రోజుల క్రితం 413 ఎకరాలు పంటలు ఎండిపోయాయని వ్యవసాయ అధికారిని మాధవి తెలుపగా, ప్రస్తుతం ఎండిపోయిన పంట దాదాపు 1000 ఎకరాలకు చేరుకున్నట్లు తెలుస్తోంది. గోపాల చెరువు ప్రాంతం నుండి నరసాపురం శివారు వరకు దాదాపు 40 మంది రైతులు ఆరుగాలమి శ్రమించి సేద్యం చేసిన దాదాపు 150 ఎకరాల వరి పంట మరో వారం రోజుల్లో కోతకొస్తుందనే సమయంలో నీరందక పంటలు ఎండిపోయాయి. వేగంగా భూగర్భజాలాలు అడుగంటి కాకపోవడంతో 600 ఫీట్లకు పైగా లోతులో నీరు పడిపోయింది. దీంతో బోర్లు ఎండిపోవడంతో సాగునీటి సమస్య తీవ్రమైపోయింది. ప్రభుత్వం వెంటనే స్పందించి పూర్తిస్థాయిలో సర్వే జరిపి ఎండిపోయిన పంటలకు రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని పలువురు కోరారు.



# అసలే పేదరికం - అందులోనే తీవ్ర అనారోగ్యం

**మునగాల మండల కేంద్రంలో ఓ హరిజన కుటుంబ దీన పరిస్థితి.**
**హామీలకే పరిమితమైన వాగ్దానాలు.**
**పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ పట్టించుకోని పరిస్థితి.**
**ఏళ్ల తరబడి పూరి గుడిసెలోనే నివాసం.**
**రెక్క ఆడితే కానీ డొక్కా గడవని పరిస్థితి.**
**కాంగ్రెస్ ప్రభుత్వం అయినా మమ్మల్ని ఆదుకోవాలని వేడుకుంటున్న బాధితులు.**



మునగాల మార్చి 31 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని దళితవాడలోని కంచర్ల కుమారి ఆశీర్వాదం దంపతులు ప్రభుత్వం వెంటనే మా కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు. అసలే పేదరికం తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న కుమారి. వివరాల్లోకి వెళితే మునగాల మండల కేంద్రంలోని దళితవాడలో కంచర్ల కుమారి గత కొద్ది కాలంగా గుండె సంబంధిత వ్యాధితో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆ కుటుంబం దగ్గర ఉన్న డబ్బుతో ఇంతవరకు వైద్యం తీసుకుంటూ గడిపారు కానీ ఆమెకు వచ్చిన జబ్బు చాలా డబ్బులతో కూడుకున్న వైద్యం చేయించుకోవాలి కనుక అపర్ణ హస్తం కోసం ఎదురుచూస్తూ బాధపడుతున్నారు. ఆమె భర్త ఆశీర్వాదం కొడుకు కూలి పని చేస్తే కానీ పూట గడవని పరిస్థితిలో కుమారి కుటుంబం ఉంది. ఒకటి రెండు సార్లు తమ వద్ద ఉన్న డబ్బుతో వైద్యం చేయించుకోగా అక్కడ ఇక్కడ అప్పులు కూడా చేశారు. అయినా ఫలితం తక్కకపోవడంతో అపర్ణ హస్తం కోసం ఎదురుచూస్తూ మృత్యువుతో పోరాడుతున్న కుమారి. అదేవిధంగా ప్రభుత్వం ఆదుకొని రేకుల గుడిసెలో నివాసం ఉంటున్న తమకు ఇందిరమ్మ ఇల్లు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మమ్మల్ని మంజూరు చేసి మమ్మల్ని ఆదుకోవాలని కోరుకుంటున్నారు. అలాగే కుమారి కి కాంగ్రెస్ ప్రభుత్వం మేలైన వైద్యం అందించేలా చూడాలని దళితవాడలోని కొందరు ప్రముఖులు కోరుకుంటున్నారు. సుమారు ఐదు సంవత్సరాల అనారోగ్యంతో బాధపడుతున్న కుమారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కాలనీవాసులు కొందరు అంటున్నారు. ఈ సందర్భంగా కుమారి మాట్లాడుతూ గుండె సంబంధిత వ్యాధి వైద్యానికి సరిపడా డబ్బులు లేక బాధపడుతున్న నా కుటుంబాన్ని వెంటనే ప్రభుత్వ పెద్దలు ఆదుకుని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి సైరెన వైద్యం అందించేలా చూడాలని ఆమె గ్రామ పెద్దలను, ప్రభుత్వ అధికారులు కోరారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

నాంపల్లి, మార్చి,31(ప్రజా జ్యోతి):మండలంలోని దామెర గ్రామానికి చెందిన పూదరి పెదరాములు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం సాయంత్రం మృతి చెందారు. ఇట్టి విషయం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, మృతుని కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల కొరకు రూ. 10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు,స్థానిక మాజీ సర్పంచ్ దామెర యాదగిరి, సీనియర్ నాయకులు బత్తుల వెంకటయ్య, తల్లోజు నరసింహ చారి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మండల రవి, పూదరి సైదులు, వార్డు సభ్యులు మమత రాజశేఖర్, కడారి పెద్దులు, దాసరి లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

## ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున పరిమితికి మించి డబ్బులు గానీ వస్తువులు గాని తీసుకెళ్తే చట్టపరమైన చర్యలు తప్పవు

**పెద్దవూర ఎస్సై పి,వీరబాబు**

పెద్దవూర మార్చి 31 ( ప్రజా జ్యోతి ) మండల కేంద్రంలోని పెద్దవూరలో ఎస్సై పి,వీరబాబు తన సిబ్బంది తో పోలీస్ స్టేషన్ సమీపంలో వాహన తనిఖీలు చేస్తుండగా సుమారు రాత్రి సుమారు 08.00 గంటల సమయంలో కొండమల్లె పల్లి వైపు నుండి వస్తున్న వాహనాలను ఆపి తనిఖీ చేయగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము కాకినాడ జిల్లాకు చెందిన చందాక తాతరావు దగ్గర 1,50,000,మరియు కృష్ణ జిల్లా కు చెందిన ఎర్రగడ్డ నవీన్ దగ్గర 50,000,





రూపాయలు మరియు అనకాపల్లి జిల్లాకు చెందిన కొండల దుర్గా రావు దగ్గర 1,00,000, రూపాయలు కలిగి వుండి, వారి దగ్గర ఆనగదుకి సంబందించి ఎటువంటి ఆధారాలుగాని పత్రాలు గాని లేనందున ఎలక్షన్ కోడ్ అమలు లో వున్నాది కాబట్టి పరిమితికి, మించి, నగదు, తీసుకెళ్లడంవల్ల సీజ్ చేయడం జరిగింది.




# ముదురుతున్న డబల్ బెడ్ రూమ్ వివాదం

**ఒక్కో ఇంటికి మూడు తాళాలు వేసిన పేదలు**
**ఇండ్ల కోసం ఎగబడుతున్న పేద ప్రజలు**
**వెనుదిరిగిన అధికారులు**







పెన్ పహాడ్ ప్రతినిధి మార్చి 31(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో ముదురుతున్న డబల్ బెడ్ రూమ్ వివాదం ఒక్కో ఇంటికి మూడు తాళాలు వేసిన ఇల్లు లేని నిరుపేదలు. అసలు విషయంలోకి వెళితే గత వారం రోజుల క్రితం చీదెళ్ల గ్రామ ప్రజలు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లో నివాసం ఉంటున్నారు. ఇట్టి విషయంపై పెన్ పహాడ్ తాసిల్దార్ మందడి మహేందర్ రెడ్డి ఆదివారం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుందరి మట్టయ్యను డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న వారి పేర్లు వివరాలు సేకరించాలని ఆదేశించడంతో గతంలో పెన్ పహాడ్ రైతువేదికలో ఒకటి నుండి 100 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు డ్రా తీసిన లిస్ట్ ప్రకారం ఉండాలని.సర్వే నిర్వహిస్తుండగా ప్రజలు పెద్ద ఎత్తున మా గ్రామంలో ఎటువంటి సర్వేలు నిర్వహించొద్దని 2016లో నిర్మాణం పూర్తయి డబల్ బెడ్ రూములు పంచడంలో అధికారులు విఫలమైనారని పెద్ద ఎత్తున ప్రజలు ఎదురు తిరిగారు . కలెక్టరు ఆదేశనుసారం పెన్ పహాడ్ రైతువేదికలో 8 నెలల క్రితం డ్రా పద్ధతిలో ఎంపిక చేసి ఎందుకు నివాసాలు ఏర్పాటు చేయలేదని అధికారులను నిలదీసినారు. గతంలో పాలకుల అసమర్ధత, నేడు పాలనలో ఉన్న ప్రజాప్రతినిధుల అసమర్ధత వలన గ్రామములో వివాదాలు ఏర్పడి గొడవలు జరిగే అవకాశం ఉన్నదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒక్కొక్క ఇంటికి మూడు తాళాలు వేస్తే సమస్య ఎలా పరిష్కారం అవుతుందని పరిష్కరించే వారు ఎవరని 2016 నుండి ఎందుకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపయోగంగా ఉంటున్నాయని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామములో ఎన్నిసార్లు గ్రామ సభలు ఏర్పాటు చేసినారు. గ్రామ సభ జరిగినప్పుడు ఎందుకు ఎంపిక చెయ్యలేదని. మండలంలో అధికారులు ప్రజాప్రతినిధులు సమస్యను ఎందుకు పరిశీలించటం లేదని ప్రజలు సదరు అధికారిని నిలదీసినారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుందరి మట్టయ్యను వివరణ కోరగా పై అధికారుల ఆదేశం మేరకు గతము లో ఎంపిక చేసిన ఒకటి నుండి 100 ఇండ్ల నివాసం ఉంటున్న వారి పేర్లను సేకరిస్తుండగా చీదెళ్ల ప్రజలు పెద్ద ఎత్తున గుంపుగా వచ్చి మా గ్రామంలో ఎటువంటి సర్వేలు చేపట్టవద్దు మా ఇండ్లలో మీమే నివాసం ఉంటున్నాము అని ప్రజలు చుట్టుముట్టడంతో తిరిగి వెళ్ళిపోతున్నామని సదరు అధికారి తెలియజేశారు. జరిగిన విషయం గురించి పై అధికారులకు వివరణ ఇస్తామని రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుందరి మట్టయ్య తెలిపారు.




# రఘువీర్ మెజారిటీ చరిత్రలో నిలవాలి

**కాంగ్రెస్ బలహీనమైతే దేశం బలహీనం అవుతుంది**
**దేశానికి గాంధీ కుటుంబ త్యాగం మరువలేము...**
**లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు...దేశాభివృద్ధికి మలుపు**
**కాంగ్రెస్ తోనే సమాచార హక్కు చట్టం సాధ్యమైంది**

హాలియా,మార్చి31(ప్రజా జ్యోతి) : జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి మెజారిటీ దేశ చరిత్రలోనే నిలిచిపోయే మెజారిటీ నల్లగొండ పార్లమెంట్ ప్రజలు ఇవ్వాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రే వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం హాలియా మున్సిపాలిటీలోని ఉద్యోగ విశ్రాంత భవనంలో సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యర్ర మాద కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వర్రే వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధిలో దూసుకుపోతూ పోటీపడి పనిచేస్తున్న ప్రభుత్వము సీఎం రేవంత్ రెడ్డి ది అని కొనియాడారు.ప్రభుత్వ ప్రతి జీవోను ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేలా ఆన్లైన్ విధానంలో ఆర్టిఐ దరఖాస్తుల స్వీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని అన్నారు. దేశ సమగ్రతను,దేశభక్తి,బహుళ జాతుల సంస్కృతులు,లౌకికవాదం, సమానత్వం దేశంలో రక్షించబడాలంటే రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు.అవినీతిని వెలికి తీసేందుకు ఆర్టిఐ కార్యకర్తలు నిత్యం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ చట్టం వచ్చిన తర్వాత సామాన్యుడి గౌరవం పెరిగిందని గుర్తు చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలు ఇంకేం కావాలంటే ఆర్టిఐ చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ప్రస్తుత పార్టీలు గుర్తించకపోవడం. మేధావులు,ఉద్యోగులు జర్నలిస్టులు ఏకతాటిపై వచ్చి ప్రజాస్వామ్యంలో ఓటు పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఓటు ద్వారానే దేశ అభివృద్ధి ఆధారపడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఎస్ హెచ్ వి ఎస్,సలహాదారులు కోటగిరి దైవాదినం, నల్లగొండ జిల్లా అధ్యక్షులు బైరు సైదులు గౌడ్,ఎస్ ఎస్ వి ఎస్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్రం శ్రీనివాస్,ఎస్ ఎస్ వి ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంధ మల్ల జయంత్,ఎస్ ఎస్ వి ఎస్ సభ్యులు ఎర్రమల హేమలత, నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు అనంత ప్రకాష్,అబ్రార్ మోహినుద్దీన్, మండల అధ్యక్షులు కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి బీర్ల ఫౌండేషన్‌చే 50కిలోల బియ్యం సహాయం

రాజాపేట, మార్చి 31 (ప్రజా జ్యోతి) : రాజాపేట మండలంలోని బొందుగుల గ్రామంలో ఇటీవలే మరణించిన పొన్నైమైనా బాలయ్య (డ్రైవరు) కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో ఆదివారం 50 కిలోల సన్న బియ్యం సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 50కిలోల బియ్యం సహాయం చేసిన ,నమిల కేదారి



రాజాపేట, మార్చి 31 (ప్రజా జ్యోతి) : రాజపేట గ్రామంలో మరణించిన సామల దత్తు కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడు నమిల కేదారి గౌడ్ ఆదివారం 50 కేజీల బియ్యం అందజేశారు. ఈకార్యక్రమంలో మిత్రులు నమిల మహేందర్ గౌడ్, నవీన్, రమేష్ గౌడ్, చింటూ, కర్ణాకర్, భాను విజయ, బాయ,గణేష్, సాయి, మహేష్, భాస్కర్, ప్రశాంత్, అవినాష్, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.